RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 గురువారం08 ఆగస్టు2024

Digital Edition

## జగన్ కు రీప్లేస్ బుల్లెట్ ప్రూఫ్ వాహనం

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**

భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా జగన్ కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కండిషన్లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఆయనకు ఇస్తామంది. జగన్ భద్రతా సిబ్బంది సమాచారం ఇస్తే జామర్ ఇస్తామని స్పష్టం చేసింది. దీనిపై కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.



# ఇందిరమ్మ రాజ్యం కల నెరవేరబోతుంది

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఉమ్మడి అదిలాబాద్ నుంచి ప్రారంభమైన మహా పాదయాత్రలో ప్రజా సమస్యలు తట్టి లేపాయని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఇందిరమ్మ రాజ్యం కల నెరవేరుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గత ఏడాది మార్చి 16న ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తొలి గ్రామం పిప్రిలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆదివాసుల కష్టాలు, పేద ప్రజల సమస్యలు పాదయాత్రలో తమ గుండెను తాకాయని, ప్రజల ఆకాంక్షలు క్రమంగా నెరవేరుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఆదిలాబాద్ జిల్లా పాదయాత్ర నాంది పలికిందని చెప్పారు.



## ఏపీలో అన్న క్యాంటీన్ల ప్రారంభం

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో అన్న క్యాంటీన్ల ప్రారంభంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15 నుంచి వీటిని ప్రారంభించనున్నారు. తొలి విడతలో 100 చోట్ల క్యాంటీన్లు పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రెండో విడతలో 83, మూడో విడతలో 20 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపింది. మొత్తం 203 క్యాంటీన్లకు హరేకృష్ణ ఫౌండేషన్ ఆహారం సరఫరా చేయనుంది. అల్పాహారంతో పాటు భోజనం అందించనుంది



## తెలంగాణ యువ స్విమ్మర్ ను అభినందించిన ముఖ్యమంత్రి

**మన సాక్షి గొంతుక డెస్క్**

జాతీయ స్థాయిలో పతకం సాధించిన తెలంగాణ యువ స్విమ్మర్ టీఎస్ తేజస్ కుమార్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ వేదికగా జరుగుతున్న 40వ సబ్-జూనియర్ మరియు 50వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ బిడ్డ తేజస్ 100 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు. స్విమ్మర్ తేజస్ కుమార్ మెడల్ సాధించడం తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి ఒక సందేశంలో అన్నారు. ఈ యువ క్రీడాకారుడు భవిష్యత్‌లోనూ రాణించి, రాష్ట్రానికి, దేశానికి మరిన్ని విజయాలను సాధించేలా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.



## ఏపీలో కొత్త మద్యం పాలసీ

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు కానుంది. అక్టోబర్ 1 వ తేదీ నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీని అమలు చేయనున్నట్లు.. ఏపీ కేబినెట్ సమావేశం తర్వాత మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇక ఇదే మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీకి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రి వివరించారు. కొత్త మద్యం పాలసీ, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ.. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను తొలగించడం, స్థానిక సంస్థల్లో పోటీ చేసేవారికి ఉన్న ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తేయడం, మత్స్యకారులకు సంబంధించిన జీవోను రద్దు చేయడం సహా పలు కీలక అంశాలను కేబినెట్ భేటీలో చర్చించినట్లు మంత్రి వెల్లడించారు.




## రాజ్యసభ ఎన్నికలకు మోగిన నగరా

**మన సాక్షి గొంతుక డెస్క్**

రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ రిలీజైంది. ఖాళీ అయిన 12 స్థానాలకు షెడ్యూల్ విడులైంది. తొమ్మిది రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఆగస్టు 26-27 గా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆగస్టు 14న రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఎన్నికల పత్రాల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ అని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తెలిపింది. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురు సిట్టింగ్ సభ్యులు లోక్‌సభకు ఎన్నికైన తర్వాత పది స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతోపాటు సభ్యులు రాజీనామా చేయడంతో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. 12 సీట్లలో.. అస్సాం, బీహార్, మహారాష్ట్ర నుంచి రెండు చొప్పున.. హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, తెలంగాణ, ఒడిశా నుంచి ఒకటి చొప్పున సీట్లు ఉన్నాయి.. ఈసీ ప్రకటన ప్రకారం, ప్రతి రాజ్యసభ స్థానానికి వేర్వేరుగా సెప్టెంబర్ 3న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు




# బీఆర్ఎస్ పార్టీ విలీనం

# దుష్ప్రచారం

**మన సాక్షి గొంతుక డెస్క్**

బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు.

ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం, కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.



# తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ..

## మన సాక్షి గొంతుక హైదరాబాద్




పటాన్ చెరువు , చిట్కూల్ గ్రామం లోని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారి చేతుల మీదుగా తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం యొక్క పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ , మా నుండి ముదిరాజ్ జాతికి పూర్తి మద్దతు ఉంటుంది అని, మన సామాజిక వర్గానికి ఏ సమస్య వచ్చిన పోరాటం చేయాలని మేము అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ముదిరాజ్ లు రాజకీయం గా ,ఆర్థికం గా ,సామాజికం గా వెనక బడ్డారు ,ముదిరాజ్ సమాజం మీద పార్టీ లు నిర్లక్ష్యదొరని తో వ్యవహరిస్తున్నాయని ముదిరాజ్ ల ప్రధాన డిమాండ్ అయిన బీసీ డి నుండి బీసీ ఏ కి మార్చుడానికి ఎన్ని ప్రభుత్వాలు మారిన ముదిరాజ్ ల పట్ల పక్షపాతం చూపిస్తునాయని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గా నీలం మధు ముదిరాజ్ గారు ముదిరాజ్ ల యొక్క అభివృద్ధికి ,ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, నిత్యం పోరాటం చేస్తానని,మన సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా అని ముదిరాజ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ తో పాటు, సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ , రాజు ముదిరాజ్,సంతోష్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో రేషన్ షాపు మంజూరుకు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ నవీన్రెడ్డి

## ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



ఖమ్మం జిల్లా రఘునాధపాలెంమండలం ఎన్ వి బంజారా గ్రామానికి గతప్రభుత్వం గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినది గ్రామపంచాయతీగా ఏర్పడి చాలా ఏళ్లు గడిచినాయి నేటికీ ఆ గ్రామస్తులు మూడు కిలోమీటర్లునడుచుకుంటూ వెళ్లి పంగిడి గ్రామంలో రేషన్ తెచ్చుకోవాల్సి వస్తుంది అని ఈ ఎన్ వి బంజారాగ్రామం రఘునాథపాలెం మండలానికి మారుమూల గ్రామం ఈ గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు వృద్ధులు వికలాంగులు వెళ్లి రేషన్తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తాసిల్దార్ గారికి విన్నవించగా తాసిల్దార్ గారువెంటనే సానుకూలంగా స్పందించి (డి సి ఎస్ ఓ.)గారికి సిఫారస్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోసిపిఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, సిపిఐ (ఎం) మండల కమిటీసభ్యులు కూచిపూడి నరేష్, కో ఆప్షన్ ఎంపీటీసీ షేక్ఇమామ్ గోగులోతు కుమార్ సిపిఐ (ఎం) మండలనాయకులు బానోతు నాగేశ్వరావు భూక్య నవీన్ నాయక్ వీరన్న చందు పాల్గొన్నారు

# రఘునాథపాలెం మండల కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## కాంగ్రెస్ యువజన నాయకుడు మంగీలాల్ చౌహాన్



రఘునాథపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ౨ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఇట్టి కార్యక్రమానికి తాసిల్దార్ మరియు వివిధ శాఖల అధికారులు హాజరవుతారు కావున మండల ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని రఘునాథపాలెం మండల ప్రజలకు సూచించినారు ఆయా శాఖల ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చోహన్ తెలియజేసినారు.

# బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో వసంత్ విహార్ ఫేస్-1 కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పనులను

## స్థానిక కార్పొరేటర్ బడంగ్ పేట్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో వసంత్ విహార్ ఫేస్-1 కాలనీ, డ్రైనేజీ పనులకు ప్రారంభోత్సవం చేయుటకు మున్సిపల్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి,డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, మరియు 28వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బడంగ్ పేట్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, మున్సిపల్ అధికారులు కూడా పాల్గొన్నారు కాలనీ నుండి ఎక్కువ సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. కాలనీవాసులు ప్రత్యేకంగా స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, కార్యక్రమలో కాలనీ అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డి, నరేష్, భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, రాఘవేంద్ర గౌడ్, శ్రీ హర్ష, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మణి, మదన్ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కొండల్ రెడ్డి, పర్వతయ్య, తిరుమలయ్య, చారి, వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు అండగా ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



## మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని ఎర్రగోల్లపహాడ్ గ్రామ నిరుపేద యాదవ కుటుంబానికి చెందిన పుట్టపాక లక్ష్మికి రూ. 2 లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి అందించారు. లక్ష్మి(భర్త,గణేష్) చిన్న వయసులో బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా,వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా,నిరుపేద కుటుంబం కావడంతో,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల(2,50,000) ఎల్వోసి మంజూరు చేయించారు. అట్టి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సి. ఎం. ఆర్. ఎఫ్. మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు చంద్రం, మరియు హన్మంత రెడ్డి,నరేందర్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు బన్సీలాల్ నాయక్,గుజ్జుల మధు,గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,కొమురయ్య,శ్రవణ్,శేఖర్, భాస్కర్,రాజ్ కుమార్,గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్,తిరుపతి,రాజు,సిద్దులు, శ్రీనివాస్,నాగరాజు,సంపత్, కర్ణాకర్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



### జనగామ పట్టణంలో.......

పట్టణంలోని గుండ్లగడ్డ ప్రాంతానికి నిరుపేద మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన మహమ్మద్ రాహుఫ్ కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా,ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి రూ. 58,500/- మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితుడికి నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ %జవీ=ఖీ% చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎర్రమల్ల సుధాకర్,చిలువేరు అభిగౌడ్,బాల్నే నరేష్ గౌడ్,పర్శరాములు,గుజ్జుల మధు,ఉదయ్,రాజు లు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా

## మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట/తరిగొప్పుల:

నర్మెట్ట,తరిగొప్పుల మండలాలకు సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. నర్మెట్ట మండలానికి సంబంధించిన (35) మంది లబ్ధిదారులకు, రూ 8,15,500/- విలువ గల %జవీ=ఖీ% చెక్కులు మరియు తరిగొప్పుల మండలమునకు సంబంధించిన (13) మంది లబ్ధిదారులకు, రూ. 4,47,500/- విలువ గల %జవీ=ఖీ% చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం విజయవంతం చేద్దాం




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**

బీజేపీ జనగామ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరధ్,బీజేవైఎం జిల్లా ప్రభారీ శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆగష్టు 11 నుండి 14 వరకు తిరంగ యాత్ర నిర్వహించాలని,దానికి యువమోర్చ నాయకత్వం ప్రధాన పాత్ర పోషించి కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్దతతో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమల ద్వారా హర్ ఘర్ తిరంగ – తిరంగ యాత్రను ఉత్సహంగా జరుపుకుంటున్నారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మ గౌరవంతో త్రివర్ణ పతకాన్ని ఎగరావేయాలని అన్నారు. విద్యార్థులు,యువతీ యువకులు,ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై,కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేస్తూ,సెల్ఫీలు తీసుకొని వాటిని గర్వంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. తిరంగ యాత్రలో అమరవీరుల స్మారక చిహ్నాలు,విగ్రహాల పరిసరాలను శుభ్ర పరిచి,పుష్పగుచ్చాలు ఉంచి పుష్పాంజలి ఘటించడం,యువతతో సెమినార్ కార్యక్రమాలు,జాతీయ పతాకలతో ర్యాలీలను రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని వాటిని నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

# ఉద్దేశ్యపూర్వకంగానే అసత్య ప్రచారాలు

**-ఎండీ జహీర్, ఆర్టీసీ పెట్రోల్ బంకు నిర్వాహకుడు**




**మన సాక్షి గొంతుక, ఆగస్టు 07. (చెన్నూర్)**

చెన్నూరు బస్టాండు ఆవరణలో నిర్వహిస్తున్న ఆర్టీసీ పెట్రోలు బంకుపై ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు అసత్య ప్రచారాలకు పాల్పడుతూ, వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆర్టీసీ పెట్రోలు బంకు నిర్వాహకుడు ఎండీ జహీర్ బుధవారం రోజున చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. బుధవారం రోజున సంబంధిత అధికారులు మరియు ఆర్టీసీ అధికారులు బంకులో తనిఖీలు నిర్వహించి, అమ్మకాల్లో ఎలాంటి అవకతవకలు లేవని ధ్రువీకరించారని ఆయన తెలిపారు. గతంలోనూ ఆర్టీసీ పెట్రోలు బంకుపై తప్పుడు ప్రచారాలు జరిగినప్పటికీ, వినియోగదారులు అవేం పట్టించుకోకుండా తమకు అండగా నిలిచారాని, అలాంటి వినియోగదారులను తమ యాజమాన్యం ఎన్నటికీ మోసం చేయబోమని, పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు పని గట్టుకొని బంకుపై తప్పుడు ప్రచారం చేయడంలో ఆంతర్యం ఏమిటో అంతు పట్టడం లేదని, మరోమారు బంకుపై ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తే సహించబోమని జహీర్ హెచ్చరించారు.



# పారుపల్లి వద్ద గల బ్రిడ్జిని అర్ధాంతరంగా వదిలిన పట్టించుకోని అధికారులు

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 07. (చెన్నూర్)**



జనగామ నుంచి చెన్నూరు వరకు మార్గమధ్యలో పారుపల్లి వద్ద గల నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వద్ద గుంతలు పడి రోడ్డు బురదమయమై అందులో వాహనాలు ఇరుక్కుపోయి ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిని స్థానిక ఎమ్మెల్యే గారు పరిశీలించి రోడ్డును వేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు గతంలో ఉన్నటువంటి ప్రభుత్వంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండే ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పారుపల్లి వద్ద గల ఉన్నటువంటి పాత బ్రిడ్జిని కూల్చివేసి కొత్త నియమించారు అయిన అర్ధాంతరంగా ఉండటంతో వర్షాలు పడినప్పుడు రెండు దిక్కుల రోడ్డు బురదమయమై వాహనాలన్నీ అందులో ఈరుక్కుపోతున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ అధికారులను కోరారు.

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్.వసంత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనగామ జిల్లా నూతన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా ఎన్.వసంత పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇప్పటివరకు పదవి బాధ్యతలు నిర్వహించిన మొగులప్ప నారాయణపేటకు బదిలీపై వెళ్లారు. కాగా జిల్లాకు వచ్చిన ఎన్.వసంత గతంలో ఇక్కడ పనిచేసే వికారాబాద్ వెళ్లి మళ్ళీ జనగామ కు వచ్చారు.

# సృజనాత్మకత వెలికితీసే ప్రక్రియే ఇన్నివెటర్ కార్యక్రమం

చదువుతో నిమిత్తం లేకుండా ఇన్నోవేటర్స్ గా వెలుగొందాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(ఆగస్టు,07):



చదువుతో నిమిత్తం లేకుండా సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్దతుల్లో కనుగొనే వాళ్ళనే ఇన్నోవేటర్స్ అంటారని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇన్నోవేటర్స్ ప్రచార కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల నుండి నెహ్రూ పార్క్ వరకు ప్ల కార్డ్ లను చేతబూని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఎటువంటి విద్య అవసరం లేకుండా తెలివి తేటలతో...ప్రతిభా పాటవాలను వినియోగించి సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్దతుల్లో చేపట్టే విధంగా కనుగొనడమే ఇన్నోవేటర్స్ అంటారన్నారు. ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత నిబిడీకృతమై దాగి ఉంటుందని దానిని వెలికితీసే ప్రక్రియే ఇన్నివెటర్ కార్యక్రమంగా తెలియజేసారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఇన్నోవేటర్ గా రాణించాలంటే మెదడుకు పదును పెట్టే పలు అంశాలను సులభతరమైన పద్దతుల్లో రూపొందించి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ.గౌసియా బేగం,ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఈ.డి.ఎం. గౌతమ్, ఎస్.ఐ.తిరుపతి,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మధు,ఉపాధ్యాయులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై బుధవారం మాత శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు , బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించాలని,ఇవి అమృతం తో సమానం కాబట్టి చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలలో శిశువులకు కావలసిన అన్ని పోషక పదార్థాలన్నీ పూర్తి మోతాదులో ఉంటాయి. కాబట్టి మొదట 6 నెలలపాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని..ఆరు నెలల తర్వాత అదనపు ఆహారంతో పాటు రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు పట్టడం వలన బిడ్డకు మేదస్సు అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుదల తో పాటు రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని... పిల్లలకు సౌకర్యంగా ఎలా పాలు ఇవ్వాలో పద్దతులను గర్భిణీ లకు,బాలింతలకు అవగాహన ప్రతి ఆశా,ఏ.ఎన్.ఎమ్ లు అంగన్వాడి టీచర్ సహాయం తో గ్రామాలలో ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రసూతి వార్డులో ఉన్నటువంటి సి సెక్షన్ %డ% సాదారణ ప్రసవం అయిన బాలింతలను పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి తల్లిపాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో వసతుల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటక ప్రదర్శన ద్వారా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి,ఎంసీఏహెచ్ సూపరింటెంట్ డాక్టర్ గోపాలరావు,మెడికల్ కాలేజ్ సూపరింటెంట్ డాక్టర్ రవీందర్, డిఎంహెచ్ఓ %డ%ఎం సి హెచ్ స్టాఫ్ , సిడిపిఓ రమాదేవి,ఏ.సి.డి.పి.ఓ సత్యవతి,పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్తలు రాజశేకర్ రెడ్డి,లక్ష్మి నారాయణ మహిళా సాధికారిత కేంద్రం సిబ్బంది,సఖి సిబ్బంది పాల్గొనడం జరిగింది .

# బిషప్ తుమ్మబాల పాఠశాల విద్యార్థికి జిల్లా స్థాయి బహుమతి

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం



జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో చేనేత రంగంలో స్థిరత్వం, ఆవిష్కరణ అనే అంశంపై బిషప్ తుమ్మబాల పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కే.యశస్విని తృతీయ స్థానంలో విజేతగా గెలుపొందడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా చేతుల మీదుగా సర్టిఫికెట్ మొమెంటో అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం ఫాదర్ వై. బాల, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని ఘనంగా సత్కరించడం జరిగింది